# 12

## సంఘము :

# దాని నిర్వహణ

### దాని నిర్వహణలోని వాస్తవ విశేషాలు

1. **సంఘమనగా నేమి (కొలస్సీ. 1:18)?**
   - ఎ. "శిరస్సు," "శరీరము" అనేవి నిర్వహణను గూర్చి ఏమి చెప్పుతున్నాయి? శిరస్సు యొక్క అధికారమును గూర్చిన సంగతి ఏమి (మత్తయి 28:18)?
   - బి. రోమా 12:4, 5 నిర్వహణను గూర్చి ఏమి తెలుపుతుంది?
   - సి. సంఘమందు, సంఘంపైన సర్వోత్కృష్టమైన అధికారం ఎవరికుంది (ఎఫెసీ. 1:22, 23)?
2. **దాని పై విచారణ కర్తలు:**
   - ఎ. తీతు క్రేతులో ఎందుకు విడిచిపెట్టబడ్డాడు (తీతు 1:5)?
   - బి. ప్రతీ సంఘంలోను పౌలు ఎవరిని ఏర్పరచాడు (అపొ. 14:23)?
   - సి. తమ పనిలో పెద్దలతో సన్నిహితంగా కలుపబడినవారు ఎవరు (అపొ. 15:6, 22, 23)?
3. **దాని సేవకులు (పరిచారకులు):**
   - ఎ. అపొస్తలులు ఏడుగురు మనుష్యులను నియమించినది ఎందుకు (అపొ. 6:1–6)? అలాటి మనుష్యులు తరువాత ఏమని పిలువబడ్డారు (1 తిమోతి 3:8, 13)?
   - బి. ఫిలిప్పీ సంఘాన్ని పౌలు ఏమని సంబోధించాడు (ఫిలిప్పీ. 1:1)?
4. **దాని సభ్యులు – బహిరంగపు ప్రమాణంలో పని చేయనివారు:**
   - ఎ. స్థానిక సంఘమంతటిని గూర్చి అపొస్తలులు ఎలా మాట్లాడారు (అపొ. 6:2)?
   - బి. శరీరమనే సంఘము దేనితో నిర్మింపబడింది (1 కొరింథీ. 12:14, 27)?
   - సి. సంఘము యింకను మరేమని పిలువబడింది (అపొ. 20:28)?
5. **దాని సంపూర్ణ నాయకత్వం – అయిదు విధముల వరము ఏమి (ఎఫెసీ. 4:8–11)?**
   - ఎ. అపొస్తలులు – క్రీస్తు యొక్క పునరుత్థానానికి నిజముగా సాక్షులైయుండి, ఆయనను గూర్చి బయలుపరచుతూ సాక్ష్యమిచ్చేవారు. ఏ భావంలో నేడు సంఘము అపొస్తలులను కలిగియుంది? తీర్పరులుగా, వారి సాక్ష్యము ఏకైక మార్గదర్శియైన క్రొత్త నిబంధనను బయలుపరచుతుంది.

బి. ప్రవక్తలు – అప్పుడు బయలుపరచి, ఉపదేశించేవారు; యిప్పుడు ఉపదేశించడానికి.

సి. సువార్తికులు – సువార్తను ప్రకటించడానికి.

డి. కాపరులు – కాయడానికి, మేపడానికి, మందను కాపాడడానికి.

ఇ. ఉపదేశకులు – అన్ని వయస్సులవారికి ఉపదేశించేవారు.

## ఆలోచింపవలసిన సంగతులు

**1. ముందు గతించినవాటినుండి, సంఘ నిర్వహణలో ఉన్న ముఖ్య భాగాలను పేర్కొనుము.**

**2. ఈ వాస్తవాలన్నీ లేకుండ సంఘము సంపూర్ణంగా నిర్వహించబడగలదా?**

**3. పెద్దలు పరిచారకులు లేకుండ సంఘం ఎంత కాలం పని చేయాలి?**

**4. పై అయిదవ నెంబర్‌లోని నాయకులు, మొదటిలో ఎందుకు దైవప్రేరేపిత మయ్యారు (ఎఫెసీ. 4:12)?**

ఎ. ఎంతవరకు అట్టి దైవ ప్రేరేపణ కొనసాగింది (ఎఫెసీ. 4:13)?

బి. ఈ దైవ ప్రేరేపణ యొక్క అవసరమేమి (ఎఫెసీ. 4:14, 15)?

## పెద్దల కొరకైన పదాలు – పరిశీలనకు యివ్వబడ్డాయి

| గ్రీకు: | తర్జుమా: | లేఖన భాగాలు: |
|---|---|---|
| *Episkopos* | పై విచారణ చేయు | అపో. 20:28; ఫిలిప్పీ. 1:1; 1 తిమోతి 3:1; తీతు 1:7 |
| *Presbuteros* | పెద్ద | అపో. 14:23; 1 తిమోతి 5:1, 17; తీతు 1:5; 1 పేతురు 5:1 |
| *Poimen* | కాపరి | ఎఫెసీ. 4:11; 1 పేతురు 2:25; 5:1, 2 |
| *Proistemi* | బాగుగా పాలన చేయు | రోమా 12:8; 1 థెస్స. 5:12; 1 తిమోతి 5:17 |
| *Hegeomai* | నడిపించు, పాలన చేయు | హెబ్రీ. 13:7, 17, 24 |

**1. "పై విచారణ చేయువాడు" అంటే అర్థమేమి?**
కావలికాయు, జాగ్రత్తగా చూచుకొను, పై విచారణ చేయు, నడిపించు.

**2. "పెద్ద" అనే మాటకు అర్థమిమ్ము.**
అనుభవజ్ఞుడు, పెద్ద, వయస్సు చెల్లిన, సంఘ కార్యములను నడిపించు.

**3. "కాపరి" అను పదాన్ని నిర్వచింపుము.**
కలిపి తీసికొను, కాపుదలకు యితరులు తమ్మును తాము అప్పగించుకొనిన, మాదురులు, నాయకులు.

**4. "మీపై పాలన చేయు" అనేదాని భావమేమి?**
నాయకుడుగా ఉండు, ఆజ్ఞాపించు, పై విచారణ చేయు.

**5. "నడిపించుట" అంటే అర్థమేమి?**

త్రోవ చూపు, పర్యవేక్షించు.

6. **"పై విచారణ చేయువాడు," "కాపరి" మరియు "పాలన చేయువాడు" అనే పదాలన్నీ ఒక్కని గూర్చే సూచిస్తున్నట్టు నీకు ఎలా తెలుసు?**
   బాధ్యతలన్నీ ఒక్కటే, అందువలన అది పని యొక్క సంపూర్ణతయై ఉంది.
7. **ఎఫెసీ. 4:11లోని "కాపరులు" (పాస్టర్స్, ఇంగ్లీషు) అనేది నవయుగపు భావంలో ఎప్పుడైనా (క్రొత్త నిబంధనలో) ఉపయోగింపబడిందా?**
   లేదు సుమీ. "సంఘ కాపరి" (చర్చ్ పాస్టర్) అనేది లేఖనానుసారమైన బోధలో లేనేలేదు.